# రెండోసారి విజయకేతనం

- 24,537 ఓట్ల మెజార్టీతో కాలేరు వెంకటేశ్ విజయం
- పార్టీశ్రేణుల సంబురాలు


కార్పొరేటర్లతో కలిసి విజయ సంకేతం చూపుతున్న కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట/ కాచిగూడ, డిసెంబర్ 3: అంబర్‌పేట నియోజకవర్గంలో రెండోసారి గులాబీ జెండా రెపరెపలాడింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హవా ఉన్నా అంబర్‌పేటలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కాలేరు వెంకటేశ్ విజయం సాధించారు. ఆదివారం నారాయణగూడలోని రెడ్డి కళాశాలలో జరిగిన ఓట్ల లెక్కింపులో నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2, 77,103 ఓట్లు ఉండగా అందులో 1.45, 479 ఓట్లు పోలయ్యాయి. అంటే 52.50 శాతం పోలింగ్ నమోదైంది. ఇందులో టీఆర్‌ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు 74,416 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి సి.కృష్ణా యాదవ్ కి 49,879 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి సి.రోహిన్‌కుమార్‌రెడ్డి 18,004 ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు. నోటాకు 1317 ఓట్లు పోలయ్యాయి. 16 మంది స్వతంత్రులకు 2,480 ఓట్లు వచ్చాయి. చివరి రౌండ్ వరకు కాలేరు మొత్తం 24,537 ఓట్ల మెజార్టీ సాధించారు.

**ఆనందోత్సాహాల్లో పార్టీ శ్రేణులు..**

అంబర్‌పేటలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్ విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాల్లో మునిగితేలారు. విజయం సాధించిన కాలేరు ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఆర్‌వో అపర్ణ నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకొని బయటకు వచ్చిన వెంటనే నాయకులు, కార్యకర్తలంతా కాలేరుకు జిందాబాద్ కొట్టారు. కార్పొరేటర్లు ఇ.విజయ్‌కుమార్‌గౌడ్, బి.పద్మావెంకటరెడ్డి, దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు.

అదేవిధంగా కాచిగూడలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేగా కాలేరు రెండవసారి గెలుపొందిన సందర్భంగా గోల్నాక డివిజన్ బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు భరత్‌రాజ్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో విజహోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు కిట్టు, డాక్టర్ శిరీషాయాదవ్, కె.సదానంద్, ఓం ప్రకాశ్ యాదవ్, మున్నాసింగ్, సునీల్‌బిడ్లాన్, తుమ్మల నర్సింహారెడ్డి, నాగేందర్‌బాబ్జి, శేషు, మహేశ్‌కుమార్, ప్రతిభ, బబ్లూసింగ్, అంటోని, అశోక్, రాజేశ్, దొర్నాల భరత్‌ముదిరాజ్, కాలేరు రామకృష్ణ, కాలేరు రాజు, కిశోర్, శ్రీకాంత్‌యాదవ్‌తో పాటు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.


విజయం సాధించిన కాలేరుకు మిఠాయి తినిపిస్తున్న కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి


కాలేరు వెంకటేశ్ గెలుపుతో కాచిగూడ డివిజన్‌లో విజహోత్సవ సంబురాలు నిర్వహిస్తున్న పార్టీ కార్యకర్తలు


ప్లకార్డులతో కార్యకర్తలు సంబురాలు


నింబోలిఅడ్డాలో నృత్యాలు చేస్తున్న కార్యకర్తలు

## ఆదరించిన ఓటర్లకు అందుబాటులో ఉంటా


ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, నవంబర్ 3: సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ముషీరాబాద్ నియోజకవర్గం ప్రజలు ఆదరించి తనను భారీ మెజార్టీతో గెలిపించినట్లు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్ తెలిపారు. ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందింది అనడానికి నగరంలో అత్యధిక స్థానాలు తమ పార్టీ గెలవడమే నిదర్శనమన్నారు. ఎన్నికల కౌంటింగ్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముషీరాబాద్ ప్రజల ఆదరణతో రెండవ సారి ఘన విజయం సాధించినట్లు తెలిపారు. తాను జనం మధ్య ఉండి చేసిన అభివృద్ధి, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితో రెండవ సారి ఎన్నికల్లో గెలుపొందినట్లు చెప్పారు. గత 2018 ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ కంటే అధిక మెజార్టీ కట్టబెట్టిన ముషీరాబాద్ ప్రజలు, కష్టించి పని చేసిన బీఆర్‌ఎస్ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. రెండవ సారి పార్టీ టికెట్ ఇచ్చి తనను గెలిపించిన పార్టీ అధినేత కేసీఆర్, కేటీఆర్, కవితలకు కృతజ్ఞతలు తెలిపారు. ముషీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి శక్తివంచనలేకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## అంబర్‌పేట ప్రజలకు ధన్యవాదాలు..



రెండోసారి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించిన అంబర్‌పేట నియోజకవర్గ ప్రజలకు కాలేరు వెంకటేశ్ ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మరోసారి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, తన గెలుపునకు కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, మహిళా కార్యకర్తలకు రుణపడి ఉంటానని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ చేరవేస్తానని ఆయన హామీ ఇచ్చారు. – అంబర్‌పేట, డిసెంబర్ 3

# ముషీరాబాద్‌లో ఎగిరిన గులాబీ జెండా

- 37,797 ఓట్ల భారీ మెజార్టీతో ముఠా గోపాల్ గెలుపు
- రెండవ స్థానంలో కాంగ్రెస్, మూడవ స్థానంలో బీజేపీ


కౌంటింగ్ అనంతరం విజయకేతనం చూపుతున్న ముఠా గోపాల్

ముషీరాబాద్/ కవాడిగూడ/ చిక్కడపల్లి, డిసెంబర్ 3: శాసన సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ ముషీరాబాద్ అభ్యర్థి ముఠా గోపాల్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఎన్నికల కౌంటింగ్‌లో తొలిరౌండ్ నుంచి గులాబీ పార్టీ పూర్తి స్థాయి ఆధిపత్యాన్ని ప్రదర్శించి విజయకేతనం ఎగురవేసింది సమీప ప్రత్యర్థి(కాంగ్రెస్) ఎం.అంజన్‌కుమార్ యాదవ్‌పై 37,797 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. ముఠా గోపాల్‌కు 75,207 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్‌కు 37,410 ఓట్లు వచ్చాయి. దీంతో ముషీరాబాద్ నియోజకవర్గం చరిత్రలో ఇప్పటి వరకు ఏ అభ్యర్థి సాధించనంత భారీ మెజార్టీని ముఠా గోపాల్ సొంతం చేసుకున్నారు. మొత్తంగా 2014తో పోలిస్తే 2018లో 3.56 శాతం ఓటింగ్ తగ్గగా, 2018తో పోలిస్తే ప్రస్తుతం 0.80 శాతం ఓటింగ్ తగ్గింది. బీఆర్‌ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ 49 శాతం ఓట్లు సాధించగా కాంగ్రెస్ అభ్యర్థి 24 శాతం, బీజేపీ 23.05 ఇతరు 3.5 శాతం ఓట్లు సాధించారు. ఓట్ల కౌంటింగ్‌లో తొలి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకు బీఆర్‌ఎస్ అభ్యర్థి పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ వచ్చింది. ఏ ఒక్క రౌండ్‌లో అటు కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్, ఇటు బీజేపీ అభ్యర్థి పూస రాజులు పోటీ ఇవ్వలేకపోయారు.

**స్వీట్లు పంచి నాయకుల సంబురాలు..**

అసెంబ్లీ ఎన్నికల్లో ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో ఆదివారం ముషీరాబాద్ నియోజక వర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించారు. కవాడిగూడ బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు వల్లాల శ్యామ్ యాదవ్, ఎన్‌డీ సాయికృష్ణ, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు వై. శ్రీనివాస్‌రావు, సబీల్ అహ్మద్‌ల ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు.


కౌంటిగ్ అనంతరం బీఆర్‌ఎస్ కార్యకర్తలతో కలిసి విజయకేతనం చూపిస్తున్న ముఠా గోపాల్


ముఠా గోపాల్ విజయం సాధించడంతో ఏవీ కళాశాల వద్ద సంబురాలు నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు


పార్టీ నాయకులతో కలిసి సంబురాలు నిర్వహిస్తున్న ముఠా జయసింహ


పార్టీ నాయకులకు స్వీట్లు తినిపిస్తున్న బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ

## సమిష్టి కృషితోనే బీఆర్‌ఎస్ గెలుపు

ముషీరాబాద్, నవంబర్ 3 : బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితోనే ముషీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ రెండవ సారి భారీ మెజార్టీ సాధించారని ఆ పార్టీ మీడియా ఇన్‌చార్జులు వి.సుధాకర్‌గుప్త, ముచ్చకుర్తి ప్రభాకర్ లు ఒక ప్రకటలో తెలిపారు. నిత్యం ప్రజల మధ్య ఉండి ముషీరాబాద్ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో తీసుకువెళ్తున్న ముఠా గోపాల్‌ను ప్రజలు మరోమారు ఆదరిస్తూ భారీ మెజార్టీ కట్టబెట్టారని వారు తెలిపారు. సీఎంగా కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలు ఆదరించి విజయం అందించారని చెప్పారు.


**గౌరవనీయ అదనపు జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానంలో రామన్నపేట్ వద్ద**

I.A.No. 44/2023
in
O.S.No. 53/2023

దిగువవారి మధ్య:
సోలిపురం కొండల్‌రెడ్డి ...పిటిషనర్/వాది
మరియు
సోలిపురం రాఘవరెడ్డి మరియు మరొకరు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

దిగువ వారికి
సోలిపురం రాఘవరెడ్డి తండ్రి లేటు రామ్‌చంద్రారెడ్డి, నివాసం: 3-5-199/B/ 8 మొదటి అంతస్తు, హరివిహార్ కాలనీ, సాయిబాబా గుడి దగ్గర, సీ వరల్డ్ కేఫ్ ఎదుట, నారాయణగూడ, హైదరాబాద్-500029.

**నోటీసు**

పిటిషనర్/వాది,తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం, తుర్కపల్లి గ్రామం వద్దగల ఎ.1-35 గుంటల వ్యవసాయ భూమికి సంబంధించి మీపై టైటిల్ డిక్లరేషన్ మరియు శాశ్వత ఇంజంక్షను కొరకు O.S.No. 53/2023లో I.A.No. 44/2023 దాఖలు చేసారని గమనించగలరు. గౌరవనీయ న్యాయస్థానంలో మీరు స్వయంగా లేదా అడ్వకేట్ ద్వారా హాజరగుటకు 28-12-2023న ఉ.10.30గం.కు ఈ విషయం వాయిదా వేయబడినది. లేనిచో విషయం చట్టప్రకారం మీ పరోక్షంలో నిర్ణయించబడుతుంది.
(గౌరవనీయ న్యాయస్థానం ఉత్తర్వు మేరకు)

**సం/-కె.రమణారావు,** (అడ్వకేట్)
నివాసం: ఫ్లాట్ నం. 204, ఓం ఆనంద నిలయం, శిల్పా ఎన్‌క్లేవ్, చందానగర్, హైదరాబాద్-500050
మొబైల్: 9749279487